# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 112 | పేజీలు : 08 | మంగళవారం | 28-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం

- ఎమ్మెల్సీలుగా కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం
- ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రమాణ స్వీకారానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు

2



## కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..

### శత్రువు కాదు: సీఎం రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని అన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

- బీజేపీ తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శ
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందన్న టీపీసీసీ చీఫ్
- వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు రిపీట్ కావాలని ఆకాంక్ష

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు.

తరువాయి 2 లో



## కాంగ్రెస్ పార్టీలో చేరడం రిస్కే పని

### యువతి సమాధానంతో రాహుల్ గాంధీ నవ్వులు



2

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థినులతో రాహుల్ గాంధీ ముచ్చట్లు

యువతి సమాధానానికి సరదాగా నవ్విన రాహుల్ గాంధీ

అవును.. నిజంగానే రిస్క్ అన్న రాహుల్ గాంధీ

# గతం ఉంది తప్ప భవిష్యత్ లేదు

- 'కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు..కొత్త పార్టీ సంగతి తర్వాత
- బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప,భవిష్యత్ లేదు
- 'కొత్త పార్టీ సంగతి తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా?
- ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు'
- చిట్‌చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా? ఊడుతుందా? కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.

2

**కేసీఆర్ చావు నేనెందుకు కోరుకుంటా**

కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు.

## రణరంగం సృష్టించే వాళ్లు



- రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదన్న కేసీఆర్
- మా ఎంపీలు ఉండుంటే రణరంగం సృష్టించే వాళ్లు
- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందన్న కేసీఆర్
- తెలంగాణలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని వ్యాఖ్య
- తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారన్న మాజీ ముఖ్యమంత్రి

తరువాయి 2 లో

## సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, లైంగిక నేరాలకు తేడా ఉందన్న కోర్టు

కలిసి జీవించి, బిడ్డను కని, ఇప్పుడు అత్యాచారం అంటున్నారని వ్యాఖ్య

ఇది సహజీవనానికి సంబంధించిన కేసు అన్న సుప్రీంకోర్టు

హైదరాబాద్ పల్స్,డెస్క్

పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారం, లైంగిక దాడికి పాల్పడ్డాడని ఒక వ్యక్తిపై ఆరోపణలు చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, నేరపూరిత లైంగిక నేరాలకు మధ్య తేడాను కోర్టు నొక్కి చెప్పింది.

తరువాయి 2 లో



## మిఠాయిలు పంచుతాం

- మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం: ప్రధాని నరేంద్రమోదీ
- బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

హైదరాబాద్ పల్స్,డెస్క్

మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తరువాయి 2 లో





## పిల్లలపై ఒట్టేసి చెప్పు..

2

### కవితకు తీన్మార్ మల్లన్న బహిరంగ సవాల్

- కవిత కొత్త పార్టీ ఏర్పాటు వెనుక సీఎం రేవంత్ హస్తం ఉందంటున్న మల్లన్న
- బీఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకే ఈ ఎత్తుగడ అని ఆరోపణ
- రేవంత్ కేబినెట్‌లో మంత్రి పదవి కోసం కవిత ప్రయత్నించారని వ్యాఖ్య
- ఈ విషయం తెలిసే కేసీఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని వెల్లడి
- కవిత చదివేది రేవంత్ స్క్రిప్ట్ అని, ఫండింగ్ కూడా ఆయనదేనని మల్లన్న వ్యాఖ్య

## తెలంగాణకు విముక్తి కల్పిస్తాం

- కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం: కేటీఆర్
- ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్న కేటీఆర్
- పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగన నిలపెట్టారని ఉద్ఘాటన
- ప్రజలు ఇచ్చిన పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా పోషిస్తోందని వ్యాఖ్యలు



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అడుగడుగునా పోరాటాలు చేస్తూ ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

తరువాయి 2 లో

### అంబర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..

2

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు.. పోలీసుల అలర్ట్

2

# ఎమ్మెల్సీలుగా ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

**అది వాస్తవం కాదు**

ప్రమాణస్వీకారం అనంతర మంత్రి అజారుద్దీన్ మీడియా మాట్లాడారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ, రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన మంత్రిమండలి, పీసీసీకి, రాహుల్‌గాంధీ, ఖర్గే, సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణలో మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని వెల్లడించారు. రాజకీయాలు, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయన్న అజారుద్దీన్ అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదన్న ఆయన, సీఎం మొదట్నుంచి మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తాను కెప్టెన్‌ను కాదని, తమ కెప్టెన్ రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ, అడ్డదారుల్లో ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం బూత్ లెవల్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు మన వద్ద అమలవుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు తమ సమయంలో 80 శాతాన్ని పార్టీ కోసం కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తు విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

మొదటి పేజీ తరువాయి

ఒక బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తన సహజీవన భాగస్వామిపై సదరు మహిళ లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ పిటిషన్ వేసింది.పరస్పర అంగీకారంతో ఏర్పడిన ఆ బంధం వీగిపోయిన తర్వాత అది లైంగిక దాడి ఎలా అవుతుందని జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సహజీవనానికి సంబంధించినదని, వివాహం కాకుండానే మహిళ బిడ్డకు కూడా జన్మనిచ్చిందని తెలిపారు.కానీ ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోందని అన్నారు. సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారిందని ప్రశ్నించారు. వివాహ ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవేనని, కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేయడమేమిటని ప్రశ్నించారు.పిటిషనర్ తరపు న్యాయవాది మాట్లాడుతూ, నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయస్సు పద్దెనిమిది అని, అప్పుడు ఆమె ఒక వితంతువు అని కోర్టుకు తెలిపారు. అతడికి కూడా అప్పటికే పెళ్లి అయిపోయిందని, కానీ ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు సంబంధాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. ఇతర మహిళలను కూడా అతడు ఇలాగే మోసం చేశాడని అన్నారు.అయితే, ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులు కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించిందని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు. పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం లైంగిక దాడి కాదని స్పష్టం చేశారు. అలాగే మహిళ పరిస్థితిపై న్యాయమూర్తి సానుభూతి వ్యక్తం చేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని సూచించారు. ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.

# అంబర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టారని అన్నారు. 14 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం చేశారని, ఆ తర్వాత పదేళ్లు మంచి పాలన అందించారని అన్నారు. దశాబ్దాలుగా దగాపడ్డ తెలంగాణ కోసం అన్ని పదవులు వదులుకొని, 25 సంవత్సరాల క్రితం ఇదే రోజు జలదృశ్యంలో కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు.తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమించి, తెలంగాణ ప్రజలను, జాతిని ఐక్యం చేసి ఢిల్లీ మెడలు వంచారని అన్నారు. తెలంగాణను సాధించాక ప్రజలు అధికారం ఇస్తే, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన పెట్టిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం ఈ రెండున్నరేళ్ళలుగా ఈ దుర్మార్గపు పాలనలో అణచివేతలకు గురవుతున్న ప్రజలకు బీఆర్ఎస్ గొంతుకై నిలుస్తోందని అన్నారు. ఉద్యమ పార్టీగా, 10 ఏళ్లు అధికార పార్టీగా, రెండున్నరేళ్లు ప్రతిపక్ష పార్టీగా ప్రజలు ఇచ్చిన ప్రతి పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా పోషిస్తోందని అన్నారు.

# మిఠాయిలు పంచుతాం

మొదటి పేజీ తరువాయి

బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో నేడు బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు.తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు.గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.

# పిల్లలపై ఒట్టేసి చెప్పు..

మొదటి పేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) పార్టీపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. ఈ పార్టీ ఏర్పాటు వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందని, బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా ఖతం చేయడమే లక్ష్యంగా ఈ రాజకీయ వ్యూహం పన్నారని వ్యాఖ్యానించారు. కవిత మాట్లాడే ప్రతి మాట వెనుక రేవంత్ రెడ్డి రాసిన స్క్రిప్ట్ ఉందని, ఆమె పార్టీ కార్యక్రమాలకు అవసరమైన నిధులను కూడా ఆయనే సమకూరుస్తున్నారని మల్లన్న ఆరోపించారు.ఈ సందర్భంగా కవితకు మల్లన్న నేరుగా సవాల్ విసిరారు. "మొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, వివేక్‌లతో పాటు నాలుగో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాల్సింది మీరే కదా? ఈ విషయం నిజమో? కాదో? మీ పిల్లలపై ఒట్టేసి చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి పదవి పొందేందుకు కవిత ప్రయత్నించారని, ఈ విషయం కేసీఆర్, కేటీఆర్‌లకు తెలియడంతోనే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని మల్లన్న వివరించారు. ఇప్పుడు దానిని 'ఆత్మగౌరవ పోరాటం'గా చిత్రీకరించడం హాస్యాస్పదమని విమర్శించారు."బీఆర్ఎస్ పార్టీని మోసం చేసి మీరు కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. మంత్రిగా మారటానికి వేసిన కుట్ర విఫలమైంది. ఇప్పుడు తెలంగాణ వాదం పేరుతో డ్రామాలు ఎందుకు? ఏఐసీసీలోని ఓ కీలక నేతతో మీరు టచ్‌లో ఉన్న మాట వాస్తవం కాదా?" అని మల్లన్న ప్రశ్నించారు. కేసీఆర్‌ను 'మర మనిషి' అంటూ కవిత చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ, ఆయన వదిలేసిన తెలంగాణ ఆత్మను కాపాడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రస్తుతం తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, కవిత కలిసి ఈ నాటకం ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలు, సవాళ్లపై కవిత, ఆమె కొత్త పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీలో చేరడం రిస్కీ పని

మొదటి పేజీ తరువాయి

మీ జీవితంలో మీరు చేసిన అత్యంత రిస్కీ పని ఏమిటి? అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించగా, ఓ విద్యార్థిని నుంచి ఊహించని సమాధానం వచ్చింది. దీనితో అక్కడ కొన్ని క్షణాలు నవ్వులు విరబూశాయి. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ఢిల్లీ యూనివర్సిటీ, గార్గీ కాలేజీలకు చెందిన విద్యార్థినులతో రాహుల్ గాంధీ ముచ్చటించారు. ఆ సమయంలో "మీరు చేసిన అత్యంత సాహసోపేతమైన పని ఏమిటి?" అని విద్యార్థినులను రాహుల్ గాంధీ ప్రశ్నించారు.అక్కడున్న వారిలో ఒక విద్యార్థిని స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్యంత సాహసోపేతమైనదని పేర్కొన్నారు. ఈ సమాధానంతో రాహుల్ గాంధీ కూడా నవ్వేశారు. "అవును, అది నిజంగా సాహసోపేతమైనదే" అంటూ బదులిచ్చారు. దీంతో రాహుల్ గాంధీతో పాటు విద్యార్థినులందరూ సరదాగా నవ్వారు. రాహుల్ గాంధీ యువ ఓటర్లతో మమేకవ్వడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కాలేజీ విద్యార్థినులతో జరిగిన కార్యక్రమంలో ఈ సరదా సంభాషణ జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరడం రిస్కీ పని

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 27: అంబర్‌పేట్ చౌరస్తాలోని రెనో, మహీంద్ర షోరూమ్స్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయి. ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే షోరూమ్ యజమానులు.. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. మంటలార్పుతున్నారు. ప్రమాదానికి గురైన షోరూమ్స్ వెనుక వైపు గృహసముదాయాలు ఉన్నాయి. అగ్నికీలలు ఎగిసిపడుతుండటం, ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో.. షోరూమ్స్‌కి ఆనుకుని ఉన్న ఇళ్లలోని ప్రజలను ఖాళీ చేయించారు పోలీసులు.అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా.. షోరూమ్‌లోని వాహనాలన్నీ దగ్ధమయ్యాయని.. భారీగా ఆస్తి నష్టం కలిగిందని షోరూమ్ యజమానులు తెలిపారు.

# గతం ఉంది తప్ప,భవిష్యత్ లేదు

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానేందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.

**కేంద్రంపై ఒత్తిడి తెస్తాం**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.

**అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు**

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై అంతకుముందు శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్?కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# రణరంగం సృష్టించే వాళ్లు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు.తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ఆ మాటలు ఏంటి? అని దుయ్యబట్టారు.బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

# కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయని అన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్‌ను ఇప్పటికే రెండు సార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వం నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు.. పోలీసుల అలర్ట్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఏప్రిల్ 27: హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు ఈరోజు(సోమవారం) బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ -మెయిల్ అని నిర్ధారించారు.

పోలీసుల దర్యాప్తు..

ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ -మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# పటాన్‌చెరు జెడ్.పి.హెచ్.ఎస్ అక్రమ కూల్చివేతలపై విచారణ జరపాలి

## జిల్లా కలెక్టర్‌కు పరిరక్షణ కమిటీ విన్నపం




**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27:** పటాన్‌చెరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆస్తుల రక్షణ, అక్రమ కూల్చివేతలపై విచారణ మరియు పాఠశాల పునఃనిర్మాణం చేపట్టాలని కోరుతూ 'జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పటాన్‌చెరు పరిరక్షణ కమిటీ' ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌కు ప్రజావాణిలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. 800 మంది పేద విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాల భూమిపై సుప్రీం కోర్టు (అప్పీల్ సివిల్ 7382 ఆఫ్ 2013) స్పష్టమైన తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. కోర్టు అనుమతితో గతంలో నిర్మించిన ప్రహరీ గోడను, పాత భవనాన్ని కొందరు వ్యక్తులు చట్టవిరుద్ధంగా కూల్చివేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**ముఖ్యాంశాలు:**

**బాధ్యులపై చర్యలు:** సుప్రీం కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిటీ డిమాండ్ చేసింది.

**నిలిచిపోయిన పనులు:** ప్రహరీ గోడ నిర్మాణం పునాదుల వద్దనే నిలిచిపోయిందని, నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉన్నా పనులు జరగకుండా అడ్డుకోవడం వెనుక ఉన్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆక్రమణల తొలగింపు:** పాఠశాల ఆవరణలోని 9 గుంటల భూమిలో వెలిసిన అక్రమ గుడిసెలను తక్షణమే తొలగించి, ఆ స్థలాన్ని పాఠశాల స్వాధీనం చేయాలని విన్నవించారు.

**పునఃనిర్మాణం అండ్ సి.ఎస్.ఆర్ నిధులు:** విద్యార్థుల సౌకర్యార్థం పాత పాఠశాల ఆవరణలో అత్యాధునిక వసతులతో కూడిన శాశ్వత నూతన భవనాన్ని నిర్మించాలని, దీని కోసం పటాన్‌చెరు ప్రాంత పరిశ్రమల సి.ఎస్.ఆర్ నిధులను మంజూరు చేయాలని కోరారు.

**రికార్డుల భద్రత:** రెవెన్యూ రికార్డులలో 2.18 ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో పాఠశాల పేరు మీద నమోదు చేసి, కోర్టు కేసు వివరాలతో కూడిన శాశ్వత నామఫలకాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పరిరక్షణ కమిటీ సభ్యులు, వై. అశోక్ కుమార్, బెజగం శ్రీనివాస్, రవి, బిట్టు, విజయ్, చంద్ర రెడ్డి, నరేష్ నాగసాని విజయ్ ఆనంద్, రామచంద్రుడు విరూపాక్ష పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27 :** నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంత పార్టీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఏకైక పార్టీ అయిన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ, బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. వారితోపాటు పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గడిల శ్రీకాంత్ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని టిఆర్ఎస్ అంటే పరాయి పాలకుల చేతుల్లో మన భాష మన యాస మన నీళ్లు, మన నిధులు అన్యాయం అవుతున్న వేల విముక్తి కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఒక విప్లవం అని అన్నారు. నా రాష్ట్ర ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఈ ప్రాణం ఉన్న ఒకటే పోయినా ఒకటే అని విప్లవ స్ఫూర్తితో తెగించి, ఆమరణ నిరాహార దీక్షతో దాదాపు చావును ముద్దాడి ఢిల్లీ పెద్దల గుండెల్లో సింహ స్వప్నమై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు, తెలంగాణ జాతిపిత, మన తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీకి సాధ్యం కాదని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన లెగసీ ఉందని, అందుకొరకు రాష్ట్ర ప్రజలను ఏకం చేసి సకలజనుల సమ్మె, పెన్ డౌన్, మిలియన్ మార్చ్ లాంటి దేశంలోనే కానీ వినీ ఎరగని రీతిలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేసిన నిబద్ధత కలిగిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఉద్ఘటించారు. నాడు నై తెలంగాణ అన్న పార్టీలు, నేడు తామే తెలంగాణ రాష్ట్రానికి అవుతామని ప్రజలను మభ్య పెట్టేలా ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే అజెండాగా కలిగిన ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ పటాన్చెరు బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజ్ యాదవ్ , బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్, నర్ర బిక్షపతి, పృథ్వీ రాజ్, కల్వగడ్డ రాజ్ కుమార్, పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, పెద్దలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న అవకతవకపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ముసుగులో దందాలు చేస్తున్నారని ఆరోపణలు కండిస్తున్నాము**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎఆర్. సాదుయాదవ్**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎఆర్. సాదు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలలో వస్తున్న వార్తలను గమనిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ పేరుతో దందాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలులోకి వచ్చిందని, నిజంగా పేదలకే ఇళ్లు అందాయా అనే విషయంలో సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎక్కువగా ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ, ఈ అంశంపై ఒక కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ముసుగులో దందాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నిరాధారమని తీవ్రంగా ఖండించారు. తమ ప్రభుత్వం చేయలేని పనులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తామని, ప్రస్తుతం బిఆర్కే ఫౌండేషన్ తరపున ఉచిత వైద్య శిబిరాలు, తాగునీటి సౌకర్యం వంటి సేవలను అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో ఒక సొసైటీ ఏర్పాటు చేసి అవకతవకలు జరిగాయని రద్దు చేసి, మళ్లీ కొత్త సొసైటీ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ సొసైటీలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారే తప్ప, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా తప్పు చేసినా, వారిని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. నిజంగా లబ్ధిదారులకే ఇళ్లు కేటాయించారా లేదా అన్నది పూర్తిగా విచారణ చేసి, ఒకవేళ అర్హతలేని వారికి ఇళ్లు ఇచ్చినట్లయితే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చారి, ఫెడరేషన్ డైరెక్టర్, 6వ బ్లాక్ నాయకుడు ఎస్.కె. అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో వాసవి మాత జయంతి వేడుకలు

## రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల హర్షం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట ఆర్యవైశ్య మహిళలు ఏకరూప దుస్తులను ధరించి శ్రీ వాసవి అమ్మవారి చిత్రపటం వద్ద సామూహిక అమ్మవారి స్తోత్ర నామాల పారాయణం చేశారు. అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అర్చన చేశారు. అమ్మవారి ముందు దీపాలు వెలిగించారు. మంగళ హారతులతో భక్తి పాటలు పాడుతూ అమ్మవారిని కొలిచారు. వివిధ పుష్పాలతో, పచ్చని ఆకులతో ప్రత్యేకంగా అలంకరణ చేసి వివిధ ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, సామూహిక అల్పాహార వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజపేట ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.





# సుచిత్ర సర్కిల్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ సుచిత్ర సర్కిల్లో బి.ఆర్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంపత్ మాధవ రెడ్డి హాజరై, పార్టీ శక్తి, భవిష్యత్ కార్యాచరణపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. సీనియర్ నాయకులు కిషన్ రావు, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్, బాలమల్లేష్, రామచంద్ర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మధుకృష్ణ మరియు మహిళా నాయకురాళ్లు అరుణారెడ్డి, పద్మ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బాలల రక్షణ, మాదక ద్రవ్యాల నివారణపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా బాలల సంక్షేమం, యువత అభివృద్ధి లక్ష్యంగా భరోసా, ఎ.హెచ్.టి.యు, షీ-టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 6 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలల రక్షణ, చైల్డ్ సేఫ్టీ, మానవ అక్రమ రవాణా నిరోధం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో చైతన్యం కల్పించాలని సూచించారు. పిల్లలు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. బాలలపై నేరాల నిరోధంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఎ.హెచ్.టి.యు ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, షీ-టీమ్ ఎస్ఐ పూలభాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**272 డివిజన్ కొలాన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో**



**బొల్లారం, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27 :** సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, బొల్లారం: తెలంగాణ స్వరాష్ట్ర పోరాటంలో అలుపెరుగని కృషి చేసిన గులాబీ జెండా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 272 డివిజన్‌లోని కొలన్ బాల్ రెడ్డి గారి నివాసం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జెండా అనేక అవమానాలు, కుట్రలను ఎదుర్కొని తెలంగాణ ప్రజలను ఒక్కటిగా చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన చిహ్నంగా ప్రత్యేక అర్థం కలిగి ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఘనంగా ఎగురవేశారు. బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి, వి.వేణుపాల్ రెడ్డి, బి.జైపాల్ రెడ్డి, మన్నే సతీష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం, పుండరికం, బొల్లారం బీఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ ఖాసీం, బీసీ ప్రెసిడెంట్లు శ్రీశైలం, మైలారం శ్రీను, యాదగిరి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మొహమ్మద్ రఫీ, జనార్దన్, ఆది, సురేష్ తదితరులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ జెండా తెలంగాణ ప్రజల స్వాభిమానానికి చిహ్నమని, దీని ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురంభీం ఆసిఫాబాద్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో పించను మంజూరీ, ఇందిరమ్మ ఇళ్ళు, భూ సమస్యలు, సర్టిఫికెట్లు వంటి వివిధ సమస్యలపై 8 మంది అర్జీలు దాఖలు చేశారు. అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పనుల పురోగతిపై మంత్రుల సమీక్ష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు హిమాయత్‌నగర్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు పాల్గొన్నారు. రెవెన్యూ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు సమావేశంలో హాజరయ్యారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
ప్రజల సమస్యల పరిష్కారానికే "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను నేరుగా తెలుసుకున్నారు. తక్షణం పరిష్కరించగలిగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మిగిలిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్క రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

## ఎస్ఐ ప్రవీణ్ కుమార్ బదిలీతో చిన్న గూడూరులో పండుగ వాతావరణం



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 27, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి బదిలీ వార్తతో గ్రామం సంబరాల్లో మునిగిపోయింది. సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్థులు వీధుల్లోకి వచ్చి బాణాసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులు హర్షధ్వానాలతో మార్మోగాయి. గత కొంతకాలంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు, ఈ బదిలీతో ఉపశమనం పొందినట్లు గంగాధర్ అనిల్,తెలిపారు. అనవసర కేసులు నమోదు చేయడం, చిన్న విషయాలను పెద్ద సమస్యలుగా మలచడం, ప్రజలతో కఠినంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు ఎదుర్కొన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. అదేవిధంగా, ఇతర గ్రామాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, స్థానిక రాజకీయాల్లో చురుకుగా ఉండడం వల్ల పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని అన్నారు. ఇప్పుడు గ్రామానికి ప్రశాంత వాతావరణం తిరిగి వస్తుందని ఆశిస్తున్నాం. గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులు ఇక మళ్లీ రాకూడదని కోరుకుంటున్నాం" అని స్థానికులు తెలిపారు.

## మల్లాపురంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపుమేరకు యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య అండదండలతో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...మన తెలంగాణ అస్తిత్వం మన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు కేసీఆర్ సారథ్యంలో తెలంగాణను సాధించిన పార్టీ మన తెలంగాణ ఆత్మగౌరవ ప్రత్యేకంగా పార్టీ శ్రేణులు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఒకరినొకరు కార్యకర్తలు తెలుపుకున్నారు పార్టీ స్థాపన లక్ష్యాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబడి ఉన్నది కాబట్టి రాష్ట్రం 10 సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందని యాది చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌడ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ కారింగుల కిష్టయ్య, శిఖ నరసింహులు, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరుప్పల నరేందర్, బరిగే రాజు, ఓరుగంటి శ్రీధర్ చారి, ఎండి ఇమామ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, దుద్దురు శ్రీశైలం, ఉచ్చేంతల రమేష్, గుజ్జ కనకరాజు, పెద్దమ్మల బాలయ్య, దాసరి మల్లేష్, పల్లెపాటి సత్యనారాయణ, గోపి వంశీ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బీరప్ప స్వామి - కామరాతి దేవి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిబట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి -- కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య అట్టహాసంగా జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా శ్రీ బీరప్ప స్వామి - కామరాతి దేవి అమ్మవార్లను దర్శించుకున్న బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు, నాయకులు బీర్ల ఐలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం కురుమ సంఘం ఆదిబట్ల జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆయనను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, కురుమ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, నారాయణఖేడ్ :
జీఎంర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద మండలం మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం, గంగాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ సాగర్, బిఆర్ఎస్ యువ నాయకులు సందీప్, మేఘ తాండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్లాల్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ వార్డు మెంబర్ సాయిలు, నాయకులు పవన్ కుమార్, తుకారాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ స్థాపన లక్ష్యాలు, అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలపై నాయకులు మాట్లాడి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## ఎన్.సి.డబ్ల్యూ.ఏ కౌన్సెలింగ్‌లో క్వార్టర్స్ పొందిన ఉద్యోగులకు అలాట్‌మెంట్ ఆర్డర్ల అందజేత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 23 ఏప్రిల్ న నిర్వహించిన ఎన్ సి డబ్ల్యూఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌కు సంబంధించి సూపర్వైజ్ స్టాఫ్‌కు జనరల్ మేనేజర్, హౌస్ అలాట్‌మెంట్ కమిటీ యూనియన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ పొందిన కొంతమంది ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ షాలెం రాజు, సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, విధుల పట్ల మరింత నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ ఉత్పత్తి వృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఉద్యోగుల సంక్షేమం నివాస సౌకర్యాల మెరుగుదల కోసం సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, అర్హత, సీనియారిటీ కేటగిరి ప్రామాణికంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించడం ద్వారా సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హౌస్ అలాట్‌మెంట్ కమిటీ సభ్యులు యూనియన్ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏ జి ఎం పర్సనల్ మోహన్‌రావు, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐ ఎన్ టి యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

## నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల - ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ఆయా అధికారులు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

సన్న ధాన్యానికి రూ 500 బోనస్ చెల్లిస్తాం


వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సిద్దిపేట జిల్లా:** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ పేర్కొన్నారు. సిఈఓ జితేందర్ రెడ్డితో కలిసి సోమవారం మజీద్ పల్లి, అంబర్ పేట, వేలూరు, నాచారం, మైలారం, వర్గల్, తునికి ఖల్సా, నెంటూర్, పాములపర్తి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ 500 బోనస్ ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. కాగా గ్రేడ్ మొదటి రకం ధాన్యానికి రూ. 2389/- రెండవ రకం ధాన్యానికి రూ రూ 2369/- ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు చెప్పారు. రైతులను చైతన్యం చేస్తే హరీష్ ఆర్థికంగా తీర్చిదిద్దాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, నేతలు చెన్నయ్య, కుమార్, యాదగిరి, రాజశేఖర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐ గా ఝాన్సీ బాధ్యతలు

**మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన సామాజిక న్యాయ వేత దేశబోయిన శ్రీనివాస్ యాదవ్**




**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 27, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఝాన్సీ బాధ్యతలు స్వీకరించడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమెకు పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేత దేశబోయిన శ్రీనివాస్ యాదవ్, మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో పాటు ప్రజలకు సమాన న్యాయం అందించే దిశగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త బాధ్యతల్లో ఎస్ఐ ఝాన్సీ సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా తన కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరుకావాలని దేశబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎస్ఐ ఝాన్సీని ఆహ్వానించారు. ఆమె కూడా ఆహ్వానాన్ని స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, పోలీస్-ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాజపేటలో హరే రామ హరే కృష్ణ జపంతో నగర సంకీర్తన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో సోమవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమై గ్రామంలో పలు ప్రధాన దేవాలయాల దర్శన తో పాటు ప్రధాన వీధుల గుండా హరే రామ హరే కృష్ణ నామ జపంతో సాగింది. సార్థ త్రి శతకోటి హరే రామ, హరే కృష్ణ నామ జప యజ్ఞ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు మంగళహారతి తీర్థ ప్రసాద



వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, నాల్ల శేఖర్, నంగునూరు జగదాంబ, పెంట రజిత, నాళ్ల పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి, రేపాక భాగ్యలక్ష్మి, పరమేశ్వరి, పుష్పలత , కోనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు.

# రైతు మాధవరావు పాటిల్ కుటుంబాన్ని పరామర్శ

**పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి. ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి,**

**లీగల్ ఇంపార్టెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లిఫ్స్) సంస్థ అధ్యక్షులు భూమి సునీల్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, నారాయణఖేడ్ :** కంగ్టి మండల పరిధిలోని గజుల్‌పాడ్ గ్రామంలో చోటుచేసుకున్న రైతు మాధవరావు పాటిల్ ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గ్రామానికి చెందిన మాధవరావు పాటిల్ సొంతమైన సుమారు 8 ఎకరాలు 25 గుంటల వ్యవసాయ భూమి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధరణి పోర్టల్ చట్టం అమలులో భాగంగా, అదే గ్రామానికి చెందిన కిషన్ రావు పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ అయినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన గురుంచి గ్రామ పెద్దలతో మండల అధికారులతో చర్చించిన చైర్మన్ మరియు ఎమ్మెల్యే. తన భూమిని తిరిగి తన పేరుపై నమోదు చేయించుకోవడానికి మాధవరావు పాటిల్ గత 9 సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పోరాడినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరం. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు, అప్పటి ఎమ్మార్వోగా పనిచేసిన రాజయ్య మరియు వీఆర్వో మల్లేశం నిర్లక్ష్యం, అక్రమాలు కారణంగా తమ భూమి ఇతరుల పేరుకు మారిందని ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, లీగల్ ఇంపార్టెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లిఫ్స్) సంస్థ అధ్యక్షులు భూమి సునీల్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య. సోమవారం నాడు మాధవరావు పాటిల్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ పెద్దలతో భూమి వివాదంపై చర్చించి, సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అస్తవ్యస్తంగా ఉండటం వల్లే ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని మండిపడ్డారు. తదుపరి, వారు మండల ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి భూమి రికార్డులను పరిశీలించారు. మాధవరావు పాటిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు**

**పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** జిల్లా లో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు, రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**కాపుకృష్ణ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామవరం సెంటర్ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రామవరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆఫీస్లలో బి ఆర్ ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి పాల్గొని జెండా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కార్పొరేటర్ సాగర్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, హుస్సేన్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ నాయకులు మహేందర్ నమిల్ల వెంకటేశ్వర్లు, సూరజ్ సూర్యనారాయణ రాజేష్ జైపాల్, సూరిబాబు, ఖాజా, ముద్దంగుల మహేష్, పూర్ణచంద్రరావు మనోజ్,షమ్మీ,, నగేష్,షరీఫ్ సుందర్ పాషి, బషీర్ బాబుజాన్, అక్బర్, రాజేందర్, చంద్రయ్య, అశోక్, బుద్ది మధు, దుబ్బ మధు,కన్ని శివకుమార్ జగడం కిరణ్,, కిరణ్, యశ్వంత్, సిద్దు, షోయబ్ అమన్, రాజు, లచ్చి రామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ పట్టా అందుకున్న బీర్ల అరుంధతి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నార్కెట్ పల్లి ప్రముఖ విద్యాసంస్థ అయిన కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ప్రథమ పుత్రిక బీర్ల అరుంధతి ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఘనంగా పట్టాభిషేక వేడుక గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అతిథులు పాల్గొని విద్యార్థుల కృషిని అభినందించారు. బీర్ల అరుంధతి తన విద్యాభ్యాసంలో చూపిన పట్టుదల, కృషి, అంకితభావం ద్వారా ఎంబీబీఎస్ పట్టాను అందుకున్నారు. ఆమెకు పట్టా ప్రదానం చేసిన సందర్భంగా వేదికపై అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అరుంధతిని అభినందించారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ ఘన విజయంతో బీర్ల అరుంధతి తల్లీ తండ్రులు బీర్ల ఐలయ్య అనిత లకు, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు గర్వకారణంగా నిలిచారు





# రఘురామ మరో సంచలనం.! క్రైస్తవులకు ఆహ్వానం..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, పశ్చిమ గోదావరి :**
పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్ నిర్మాణం విషయంలో నెలకున్న వివాదాల నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే కూడా అయిన రఘురామకృష్ణంరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. నిన్న హఠాత్తుగా రామాలయ నిర్మాణానికి తొలి అడుగు వేశారు. అయితే ఎవరికీ చెప్పకుండా రహస్యంగా రామాలయ నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అధికారికంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వాహించాలని రఘురామ నిర్ణయించారు. ఈ మేరకు ఎక్స్ లో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న క్రైస్తవులకు ఆహ్వానం కూడా పంపారు.ప్రియమైన క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, సాటి హిందూ మతస్థునిగా నా వివరణ అంటూ ఎక్స్ లో రఘురామ ట్వీట్ చేశ్శరు. ఆకివీడు రామాలయ ప్రాంగణంలో ఈ రోజు ఉదయం దశమి ఘడియల్లో పనులు ప్రారంభించి, ఏకాదశి ఘడియల్లో పూర్తయ్యే విధంగా మా పండితులు సూచించిన ముహూర్తానికి అనుగుణంగా తెల్లవారు ఝామున 2 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించాము. ఉదయం 11:25 నిమిషాలకు కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని ఆయన ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో కొందరు "అర్ధరాత్రి రహస్యంగా నిర్వహించారు" అనే అపోహలు ప్రచారం చేస్తున్నట్లు గమనించామని, అయితే ఆ సమాచారంలో నిజం లేదని తెలిపారు. అన్ని కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు బహిరంగంగానే, ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమం పూర్తిగా చట్టబద్ధంగా, సంబంధిత అధికారుల అనుమతులతోనే నిర్వహించినట్లు రఘురామ తెలిపారు. రెవిన్యూ అధికారులు అన్ని పత్రాలను పరిశీలించి, అది రామాలయం అని నిర్ధారించిన తరువాత, మున్సిపల్ అనుమతులు తీసుకుని ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాము. ఈ విషయాన్ని అందరూ సానుకూలంగా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఆకివీడులో ఈ కార్యక్రమం ప్రశాంతంగా పూర్తయ్యిందని, అయితే బయట ప్రాంతాల నుండి కొందరు వ్యక్తులు అపార్థాలకు దారితీసే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. దయచేసి అలాంటి విషయాలను పట్టించుకోకుండా, శాంతి, ఐక్యతను



కాపాడేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా "చెరపకురా చెడేవు" అనే సామెతను గుర్తుచేశారు. మే 3 తేదీ ఉదయం 7:14 నిమిషాలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని మతాల వారు సెక్యులర్ భావంతో పాల్గొనవచ్చున్నారు. అందరికీ హృదయపూర్వక ఆహ్వానం. మత సామరస్యం మనందరి బాధ్యతని, రాజ్యాంగబద్ధంగా పరస్పర గౌరవంతో కలిసి జీవించడం మనందరికీ ముఖ్యమని మనస్ఫూర్తిగా నమ్ముతున్నట్లు రఘురామ ట్వీట్ లో పేర్కొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ... నీట్‌కు జిల్లా పరిపాలన అప్రమత్తం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
జిల్లాలో మే 3న నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో పరీక్ష ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, వారి కోసం 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీలు ఉండటంతో విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డు పై తప్పనిసరిగా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకుని, అదనంగా మరో ఫోటోతో పాటు ఫోటో ఐడీ ప్రూఫ్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్‌లు, పర్సులు, బెల్ట్‌లు, ఆభరణాలు తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ప్రశ్నాపత్రాల రవాణా, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించగా, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా, త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు సమకూర్చాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.




విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల అధికారులు, సెంటర్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, డీఎంహెచ్‌ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ గుప్పిట్లోకి అరేబియా సముద్రం..! రంగంలోకి భారత్.. సీక్రెట్ వెపన్ తో..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27:**
భారత్ సరిహద్దు దేశమైన పాకిస్థాన్ తో ఎప్పుడూ ముప్పు పొంచి ఉంటున్న సంగతి తెలిసిందే. సరిహద్దులోనే కాదు.. సముద్ర గర్భంలోనూ యుద్ధానికి కాలు దువ్వుతోంది పాకిస్థాన్. తాజాగా మరోసారి అరేబియా సముద్రంలో భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. గతేడాది ఇదే నెలలో అంటే ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పినప్పటికీ ఎలాగైనా మరోసారి భారత్ ను అస్థిరపరచాలని, రెచ్చగొట్టాలని పాకిస్థాన్ తన కుట్రలను ప్రదర్శిస్తోంది.ఇటీవలికాలంలో అరేబియా సముద్రం వేదికగా భారత్- పాకిస్థాన్ మధ్య క్షిపణి పరీక్షలు వేగవంతం అవుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తాజాగా మరోసారి నోటీస్ టు మెరైనర్స్ ను జారీ చేసింది పాకిస్థాన్. ఏప్రిల్ నెలలో ఈ నోటమ్ జారీ చేయడం ఇది మూడోసారి. పాకిస్థాన్ మూడో క్షిపణి పరీక్షకు సంబంధించిన నోటమ్ ఇది. ఈ పరీక్ష ఏప్రిల్ 29-29 తేదీల్లో జరగనుంది. పాకిస్థాన్ లోని కీలక నగరం అయిన కరాచీకి 200 కిలోమీటర్ల దూరంలో ఓర్మానా, గ్వదర్ వైపు విస్తరించి ఉన్న ప్రాంతంలో పాకిస్థాన్ ఈ మిసైల్ పరీక్షలను చేపట్టనుంది.గతంలో ఇదే నెలలో రెండు క్షిపణుల పరీక్షలను పాకిస్థాన్ చేపట్టింది. పాకిస్థాన్ నేవీ చీఫ్ అడ్మిరల్ నవీద్ అష్రఫ్ నేతృత్వంలో స్మాస్ యాంటీ- షిప్ బాలిస్టిక్ మిసైల్ పరీక్షను విజయవంతంగా పరీక్షించింది పాకిస్థాన్. అయితే పాకిస్థాన్ కదలికలను పసిగట్టిన భారత్.. అరేబియా సముద్రంలోని పశ్చిమ తీరంలో భారీ నోటమ్ జోన్లను ప్రకటించింది. ఈ మేరకు ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30 వరకు గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక తీరాలకు సమీపంలో భారత్ యుద్ధ విన్యాసాలను చేపట్టింది.అలాగే తీర ప్రాంతంలో గస్తీ నిర్వహించేందుకు, పాకిస్థాన్ మిసైల్ ప్రయోగాలను పర్యవేక్షించేందుకు భారత్.. అత్యాధునిక మిసైల్



ట్రాకింగ్, నిఘా నౌక అయిన ఐఎన్ఎస్ ధ్రువ్ ను రంగంలోకి దింపింది. అరేబియా సముద్రంలో ఐఎన్ఎస్ ధ్రువ్ ఒక ఫ్లోటింగ్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీగా పనిచేస్తోంది. ఈ నౌక పాకిస్థాన్ క్షిపణుల వేగం, మార్గం అలాగే వాటి పనితీరును నిశితంగా అంచనా వేయగలదు. అయితే ఐఎన్ఎస్ ధ్రువ్ కు పోటీగా పీఎన్ఎస్ రిజ్వాన్ ను రంగంలోకి దింపింది పాకిస్థాన్. దాంతో అరేబియా సముద్రంలో యుద్ధ వాతావరణం నెలకొంది.

# పెట్రోల్ కోసం క్యూ కట్టకండి: కేంద్రం సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, న్యూఢిల్లీ:**
**అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు దేశీయ** ఇంధన సరఫరాపై ప్రభావం చూపకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే ద్రవ పెట్రోలియం గ్యాస్ కేటాయింపులను ఏకంగా 70 శాతానికి పెంచుతూ నేడు కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్ స్థిరత్వాన్ని కాపాడటం, రవాణా రంగం కుప్పకూలకుండా చూడటం మరియు ప్రజల్లో నెలకొన్న 'భయాందోళన కొనుగోళ్లను' అరికట్టడమే లక్ష్యంగా ఈ అడుగు వేసింది.పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దిగుమతులపై ఒత్తిడి ఉన్నప్పటికీ, దేశీయంగా సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. మార్చిలో 1,29,500 టన్నులుగా ఉన్న వాణిజ్య ఎల్పీజీ విక్రయాలు, ఏప్రిల్‌లో ఏకంగా 1,65,600 టన్నులకు చేరాయి. వాహనాల కోసం వాడే ఆటో ఎల్పీజీ వినియోగం కూడా రోజుకు 177 టన్నుల నుండి 386 టన్నులకు పెరగడం గమనార్హం. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలు నిండుకోకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

పీఎన్‌జీ వైపు మొగ్గుతున్న వినియోగదారులు

సిలిండర్ల కొరత భయం ఉన్న వేళ, పైపుల ద్వారా వచ్చే గ్యాస్ వైపు జనం ఆసక్తి చూపుతున్నారు. మార్చి నెల




నుండి ఇప్పటివరకు సుమారు 5.52 లక్షల కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు మంజూరయ్యాయి. నెట్‌వర్క్‌లో 6.21 లక్షల మంది కొత్త వినియోగదారులు చేరగా, సుమారు 42 వేల మంది తమ ఎల్పీజీ కనెక్షన్లను వదులుకున్నారు. దేశీయ ఎల్పీజీ, పీఎన్‌జీ మరియు సీఎన్జీ రవాణాకు ప్రభుత్వం 100 శాతం భద్రత కల్పించిందని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ ధృవీకరించారు.

అక్రమ నిల్వలకు చెక్: రంగంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు

కృత్రిమ కొరత సృష్టించి అక్రమాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 1,800 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు తనిఖీలు చేపట్టాయి. అక్రమాలకు పాల్పడిన 310 మంది పంపిణీదారులకు జరిమానా విధించగా, మరో 71 మంది ఎల్పీజీ ఏజెన్సీలను సస్పెండ్ చేశారు. సిలిండర్ల దారి మళ్లింపును అరికట్టడానికి 93 శాతం సరఫరాను ఆథెంటికేషన్ కోడ్‌ల ద్వారానే నిర్వహిస్తున్నారు.

# డోర్నకల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు వైభవంగా



**హైదరాబాద్ పల్స్ ఏప్రిల్ 27, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉత్సాహభరితంగా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలో జరిగిన వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ ,మాట్లాడుతూ బీఆర్ఎస్ ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రంలో సాధించిన పురోగతిని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం అనే లక్ష్యాలతో పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం పార్టీ ప్రధాన ధ్యేయమని, ప్రతి కార్యకర్త ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. పార్టీ నినాదాలతో ప్రాంతం మార్మోగగా, వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

# చారిత్రాత్మక ఒప్పందం..భారత్-న్యూజిలాండ్ ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ ఖరారు!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27 :**
భారత్ మరియు న్యూజిలాండ్ దేశాల మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల ప్రతినిధులు ఈ కీలక ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడంతో, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఈ ఒప్పందాన్ని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ 'వన్స్ ఇన్ ఏ జనరేషన్' (తరాలకి ఒక్కసారి వచ్చే) డీల్‌గా అభివర్ణించారు. ఇది రెండు దేశాల ఆర్థికాభివృద్ధికి ఉత్ప్రేరకంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు అద్భుతమైన అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్, మెషినరీ వంటి 8,284 ఎగుమతి కేటగిరీలపై న్యూజిలాండ్ జీరో టారిఫ్ (సున్నా సుంకం) విధించనుంది, దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు పోటీతత్వం పెరగడమే కాకుండా, ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిగా, న్యూజిలాండ్ నుండి భారత్‌కు దిగుమతి అయ్యే వస్తువులపై 70 శాతం టారిఫ్‌ను భారత్ తొలగించనుంది.అంతేకాకుండా, ఈ భాగస్వామ్యంలో భాగంగా న్యూజిలాండ్ భారత్‌లో సుమారు 20 బిలియన్ డాలర్ల మేర భారీ పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించింది. ఈ పెట్టుబడులు మౌలిక సదుపాయాలు, సాంకేతికత మరియు పునరుత్పాదక ఇంధన రంగాల్లో ఉపాధి కల్పనకు, పారిశ్రామిక వృద్ధికి దోహదపడతాయి. భవిష్యత్తులో ఈ డీల్ ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటును తగ్గించడమే కాకుండా, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది.

# సాయిగూడెంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో సోమవారం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబాటును నేతలు వివరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్ రాజు, ఊదరి రాములు, బండి శీను, పుట్ట పవన్, కొండ చంద్రారెడ్డి, ఇంజరాజు, ముద్దేపాక నరసయ్య, ముద్దేపాక లక్ష్మయ్య, సంగీ స్వామి, చింతకాయల రవి, ముత్యం రామచందర్, అల్వాల బాలకృష్ణ, ఆలేటి శ్రీకాంత్, బోగారం మురళి, అల్వాల చంటి, ఆలేటి కర్ణాకర్, కట్టెగొమ్మల సిద్ధారెడ్డి, బీజని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రేణికుంట నగర సంకీర్తన

### భగవత్సేవాసమాజం రేణికుంట ఏకాదశి నగర సంకీర్తన





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మర్కుక్ శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రేణికుంటలోని మహిమాన్వితమైన శ్రీ భవానీ శంకరస్వామి శివాలయం నుండి ఏకాదశి హరే రామ హరే కృష్ణ నామ నగర సంకీర్తన శ్రీ పరాభావ నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం ఉదయం 5:30 నుండి రేణికుంటలోని పురవీదుల గుండా హరే రామ హరే కృష్ణ కీర్తన చేస్తు నగర సంకీర్తన నిర్వహించటం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ రేగొండ పాండురంగం సోమవారం పురస్కరించుకుని శ్రీ భవానీ శంకరస్వామి వారికి పంచామృతాలతో రుద్ర నమక చమకాలతో అభిషేకం నిర్వహించి. అష్టోత్తర శత నామాలతో పూలు సమర్పించి నైవేద్యం నివేదన చేయటం జరిగింది. నగర సంకీర్తన తదనంతరం శివాలయంలో హనుమాన్ మాలాధార స్వాములతో కలిసి శ్రీరామ జయ రామ తారక మంత్రంతో భజనలు నిర్వహించి హనుమాన్ చాలిసా పటించటం జరిగింది తదనంతరం శ్రీ భవానీ శంకర లింగ మూర్తికి మంగళ నీరాజనం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భవానీ శంకర భక్త బృందం హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో, మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో,శ్రీ అదరాసు పల్లి శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో శ్రీ పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని, గ్రామ గ్రామాలలో జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా, రఘునాధపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో, స్వస్తి శ్రీపరాభవ నామ సంవత్సరం, వైశాఖమాసం సోమవారం ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి, రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు, శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు, అత్యంత వైభవముగా హరే రామ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, కటకం సంతోష్, మాదూరి సునంద, చేన్న బాల సిద్దులు, రేగొండ వెంకటేష్, బెజగం ఆత్మలింగశీ, లోక శ్రీనివాస్, బింగి శివరాజ్, సామల రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కుర్రారంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కుర్రారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ భూమి పూజ సోమవారం కాటమయ్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులు ఉన్న నౌకపై ఇరాన్ కాల్పులు.. రంగంలోకి భారత్..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. హార్మూజ్ జలసంధిలో ఆధిపత్యం కోసం ఇరాన్-అమెరికా దాడులను ఉద్ధృతం చేశాయి. తాజాగా ఒమన్ తీరంలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై ఇరాన్ కు చెందిన కోస్ట్ గార్డ్ సైన్యం కాల్పులు జరిపింది. ఆ సమయంలో నౌకలో 17 మంది భారతీయులు ఉన్నట్లు సమాచారం.ఈ విషయాన్ని ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. అయితే ఈ ఘటన ఏప్రిల్ 25 శనివారం జరిగిందని ప్రస్తుతం భారతీయ సిబ్బంది సురక్షితంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. టోగో జెండాతో హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న చిరోన్ 7 అనే కెమికల్ ట్యాంకర్ పై ఇరాన్ సైన్యం ముందస్తుగా కాల్పులు జరిపినట్లు భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అధికారి, డైరెక్టర్ మన్ దీప్ సింగ్ రంధావా ధ్రువీకరించారు. ఒమన్ తీర ప్రాంతంలో షినాస్ పోర్ట్ వద్ద ఈ ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతం హార్మూజ్ జలసంధికి సౌత్ ఈస్ట్ లో ఉందని తెలిపారు.ఈ ఘటనతో హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు ఏ స్థాయిలో ఉన్నాయో మరోసారి స్పష్టం అవుతోంది. హార్మూజ్ జలసంధిని బ్లాకేడ్ చేయడంలో అటు ఇరాన్ ఇటు అమెరికా తీవ్రంగా కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతవారంలోనూ విదేశీ జెండాలు కలిగి ఉన్న మూడు నౌకలపై ఇరాన్ సైన్యం దాడులు చేసింది. వాటిలో దాదాపు 22 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. అంతకుముందు ఏప్రిల్ 18 న భారత్ జెండాలు కలిగిన రెండు నౌకలపై ఇరాన్ నౌకాదళం దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే.అయితే అమెరికా సైన్యం.. ఇరాన్ కు చెందిన చమురు ట్యాంకర్లను స్వాధీనం చేసుకోవడానికి ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులకు పాల్పడుతున్నట్లు స్పష్టం అవుతోంది. మరోవైపు తమ పోర్టులపై అమెరికా విధిస్తున్న దిగ్బంధాన్ని ఇరాన్ ఆర్మ్ డ్ పైరసీ అని తీవ్రంగా విమర్శలు గుప్పిస్తోంది. మరోవైపు హార్మూజ్ జలసంధి దిగ్బంధనం కారణంగా పెర్షియన్ గల్ఫ్ లో చిక్కుకున్న 14 భారతీయ నౌకలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం.. ఇరాన్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు భారత్ కు చెందిన 10 నౌకలు హార్మూజ్ జలసంధిని దాటాయి.

# లద్దాఖ్ లో కొత్తగా ఐదు జిల్లాలు.. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, సెంట్రల్ డెస్క్ :** లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సోమవారం కేంద్రపాలిత ప్రాంతంలో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుకు నోటిఫికేషన్ ను ఆమోదించారు. ప్రస్తుతం లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలున్న లద్దాఖ్ లో, నుబ్రా, షామ్, ఛాంగ్తాంగ్, జాన్స్కర్, ద్రాస్ కొత్త జిల్లాలుగా ఏర్పడతాయి. లద్దాఖ్ ప్రజల ఆకాంక్షలు, దీర్ఘకాల డిమాండ్ నెరవేర్చడానికే ఈ నిర్ణయం. 2024 ఆగస్టులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఇది "అభివృద్ధి చెందిన, సంపన్నమైన లద్దాఖ్" దార్శనికతకు అనుగుణంగా ఉందని సక్సేనా తెలిపారు.ఈ ప్రకటన లద్దాఖ్ రాష్ట్ర హోదా కోసం నివాసితుల దీర్ఘకాల డిమాండ్ నేపథ్యంలో వచ్చింది. 2019 ఆగస్టులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 కింద జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసి, రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. లద్దాఖ్ లో శాసనసభ లేకపోవడం స్థానికులలో తమ భూమి, సహజ వనరులు, జీవనోపాధిపై భయాలు పెంచింది. ప్రాంత సాంస్కృతిక గుర్తింపు, సున్నితమైన పర్యావరణ వ్యవస్థ కూడా ప్రమాదంలో పడతాయని వారు ఆందోళన చెందుతున్నారు.దీంతో 2022 నాటికి లద్దాఖ్ ప్రజలు నాలుగు డిమాండ్లను లేవనెత్తారు. రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కింద రాజ్యాంగ రక్షణ, లేహ్, కార్గిల్ జిల్లాలకు ప్రత్యేక లోక్‌సభ స్థానాలు, లద్దాఖ్ కోసం ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో కూడిన నియామక ప్రక్రియ ఏర్పాటు. ప్రస్తుతం లద్దాఖ్ కు ఒకే లోక్ సభ స్థానం ఉంది. ఆరో షెడ్యూల్ గిరిజన ప్రాంతాలకు భూమి రక్షణ, స్వయంప్రతిపత్తిని హామీ ఇస్తుంది. లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ వంటి సంస్థలు 2020 నుంచి డిమాండ్లను ముందుకు తీసుకెళ్తూ నిరసనలు నిర్వహిస్తున్నాయి.2024, 2025లలో కొత్త నిరసనలు, కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష, కేంద్ర ప్రభుత్వంతో చర్చల పునరుద్ధరణ వంటివాటితో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గత సెప్టెంబర్‌లో లేహ్ లో నిరసనలు హింసాత్మకంగా మారి, భద్రతా దళాలతో ఘర్షణల్లో నలుగురు పోలీసు కాల్పుల్లో మరణించారు. ఘటన అనంతరం వాంగ్ చుక్ నిరాహార దీక్ష విరమించుకొని శాంతిని కోరారు. అయితే, అశాంతి ప్రేరేపించడంలో అతని ప్రమేయం ఉందని కేంద్రం ఆరోపించి, జాతీయ భద్రతా చట్టం కింద ఐదు నెలలకు పైగా జైలులో ఉంచింది. మార్చిలో ప్రభుత్వం అతని నిర్బంధాన్ని రద్దు చేసింది. దీని లక్ష్యం "లద్దాఖ్ లో శాంతి, స్థిరత్వం, పరస్పర విశ్వాసం వాతావరణాన్ని ప్రోత్సహించడం, తద్వారా అందరితో నిర్మాణాత్మక సంభాషణను సులభతరం చేయడం" అని వివరించింది.విడుదలయ్యాక.. వాంగ్ చుక్ కేంద్ర ప్రభుత్వంతో "విన్-విన్" సంభాషణకు పిలుపునిచ్చారు. అతని నిర్బంధ సమయంలో కేంద్ర ప్రభుత్వం, లద్దాఖ్ నాయకత్వం మధ్య నిలిచిపోయిన అధికారిక చర్చలు మే 22న తిరిగి ప్రారంభమవుతాయని లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ఆదివారం ప్రకటించినట్లు సమాచారం.

### యాదగిరిగుట్ట దేవస్థానం టెండర్లలో

# అవకతవకలు పై కమిషనర్ కు బీజేపీ నాయకులు ఫిర్యాదు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిర్‌గుట్ట బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని దేవదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ధర్మ వానిలో కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానం టెండర్లలో అవకతవకలు నిత్యం అలవాటుగా మారిపోయాయి ఒక సంవత్సరం కాలపరిమితితో ఉన్న టెండర్ లు తమ అధికార పలుకుబడితో పెంచుకుంటూ పోతూ దేవస్థానానికి ఆదాయానికి గండి కొడుతూ అవినీతికి పాల్పడుతున్నారు మొక్కు వస్త్రాల టెండర్ ఏడాది పూర్తయిన కూడా టెండర్ వేయకుండా కాలయాపన చేస్తున్నారు గత సంవత్సరం 8వ నెలలో ఎమ్మెల్యే సిఫార్సు మేరకు మొక్కు వస్త్రాల టెండర్ నిబంధనల విరుద్ధంగా ఎలాంటి ధర నిర్ణయించకుండా ఇష్టారాజ్యంగా దేవస్థానం ఈవో వెంకటరావు ఉత్తర్వులు ఇచ్చారు దీని విషయంలో ఆనాడు సాక్షి దిన పత్రికలో మెయిన్ పేపర్ లో ప్రధాన శీర్షిక ప్రచురితం అయింది అయినా కూడా అధికారులు రేన్యువల్ చేయాలని చూస్తున్నారు దీనికి ఖండిస్తూ సోమవారం కమిషనర్ నిర్వహించే ధర్మవానిలో ఫిర్యాదు చేయడం జరిగింది తక్షణం టెండర్ రద్దుచేసి కొత్త టెండర్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే వర్తక సంఘంలోని షాపులను రద్దు చేసి కొత్త టెండర్లు వేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, ప్రవీణ్, వినోద్, శ్యామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల కోసం పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పార్టీగా నిలిచిపోయిందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన జరిగింది. మండలంలోని గ్రామ గ్రామాన పతాకావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. మండల కేంద్రంలో పార్టీ దిమ్మె దగ్గర జెండాను మండల అధ్యక్షుడు తిరుమలేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం రాబందుల రాజ్యం నడుస్తుందని, అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు బాల లక్ష్మి మాట్లాడుతూ కేసీఆర్ పార్టీ ఒక చిన్న మొక్కగా మొదలై ప్రస్తుతం పెద్దవృక్షంగా మారిందని కేసీఆర్ సారథ్యంలో అన్ని వర్గాల వారు అన్ని రంగాల వారు సంతోషంగా ఉండేవారు కానీ, ప్రస్తుతం దుర్మార్గం పాలన అందిస్తూ అని రంగాల వాళ్ళని విస్మరించి తెలంగాణ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గొపగాని బాలమణి యాదగిరి గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, కూతురు లింగం, జలసాధన సమితి మండల కన్వీనర్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, బిల్లకుదురు రాజు, మంత్రాల సుమన్, పులి చంద్రమౌళి, పిన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి, నాగపురి పుల్లయ్య, అంజయ్య, సిరిపంగ మహేష్, కర్రే కనకయ్య, అంకతి వెంకటేష్, ఎల్మ రాజు, దగ్గుల విష్ణు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
మంగళవారం
28-04-2026
epaper.hyderabadpulsenews.com


# పెళ్లికాని వారికి క్యాన్సర్ ప్రమాదం..!




ఇంటర్నెట్ డెస్క్: ఇటీవలి కాలంలో క్యాన్సర్ అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుంది. ప్రతి సంవత్సరం దేశంలో 14 లక్షలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ప్రాసెస్ చేసిన ఆహారం, నిద్రలేమి వంటి కారణాలు ఈ వ్యాధి పెరుగుదలకు దోహదం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పెళ్లి చేసుకోని వ్యక్తులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెళ్లయిన వారితో పోలిస్తే ఎక్కువగా ఉండవచ్చని ఆ అధ్యయనం సూచిస్తోంది. ముఖ్యంగా పెళ్లికాని మహిళల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

**అధ్యయనం ఏమి చెబుతోంది?**

'క్యాన్సర్ రీసెర్చ్ కమ్యూనికేషన్స్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో 10 కోట్ల మందికి పైగా డేటాను విశ్లేషించారు. ఇందులో పెళ్లి అయిన వారితో పోలిస్తే పెళ్లికాని వారికి క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. 2015 నుంచి 2022 మధ్య 40 లక్షలకు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. 30 ఏళ్లు పైబడిన వయోజనులపై ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. ఇందులో పెళ్లికాని పురుషులు, మహిళల్లో క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. పురుషుల్లో సుమారు 70 శాతం వరకు ప్రమాదం ఎక్కువగా ఉండగా, మహిళల్లో ఇది మరింత ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు.

ఏ క్యాన్సర్ల ప్రమాదం ఎక్కువ?

పరిశోధన ప్రకారం పెళ్లికాని పురుషుల్లో అన్నవాహిక క్యాన్సర్ ప్రమాదం 2.5 రెట్లు ఎక్కువగా ఉంది. పెళ్లికాని మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదం 3 రెట్లు ఎక్కువగా ఉంది. హ్యూం వైరస్ వంటి ఇన్ఫెక్షన్లు కూడా కొన్ని క్యాన్సర్లకు కారణమవుతాయి. నిపుణుల ప్రకారం వివాహం నేరుగా క్యాన్సర్‌ను నివారించదు. కానీ వివాహితులు సాధారణంగా ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపుతారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం వంటి కారణాల వల్ల వారికి ముందస్తుగా వ్యాధి గుర్తించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణం ఆలస్యంగా గుర్తించడం అని నిపుణులు చెబుతున్నారు. కుటుంబ మద్దతు ఉన్నవారు వైద్య పరీక్షలు త్వరగా చేయించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి చికిత్స చేయడం సాధ్యమవుతుంది. పెళ్లికాని వ్యక్తుల్లో ఈ మద్దతు కొంత తగ్గే అవకాశం ఉండటంతో, కొన్ని సందర్భాల్లో వ్యాధి ఆలస్యంగా గుర్తిస్తారని పరిశోధకులు చెబుతున్నారు. వైవాహిక స్థితి క్యాన్సర్‌కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ జీవనశైలి, ఆరోగ్యంపై శ్రద్ధ వంటి అంశాల ద్వారా పరోక్షంగా ప్రభావం చూపవచ్చని ఈ అధ్యయనం సూచిస్తోంది. అందువల్ల ఎవరైనా సరే ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

# ఐకెపి కేంద్రంలో రైతులకు తిప్పలు

## బస్తాకు రూపాయి వసూలు..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు రోజుకో తిప్పలు ఎదురవుతున్నాయి. రైతులు మ్యాచర్ తేమ శాతం, ఏ గ్రేడ్, బి గ్రేడ్, తరుగు తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. దానికి తోడు రాజపేట మండలం నెమిల గ్రామంలో ఐకెపి కేంద్రంలో బస్తాకు రూపాయి చెల్లించాల్సిందేనని నిర్వాహకులు చెబుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఖర్చులన్నీ పోను తమకేమీ మిగలదని, బస్తాకు రూపాయి రైతులు కొందరు ఇచ్చారని మీరు కూడా ఇవ్వాల్సిందే అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు సాయం చేయాల్సిన చోట ఇబ్బందుల పుట్టగా మారుతున్నాయి. పంట కోత పూర్తయి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చిన రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాల లేమి రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది.

**బస్తాకు ఎక్కువ జోకుతున్నా...**

ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూర్పాలు పట్టే మిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉండగా చేయకపోవడంతో రైతులే గంటకు 500 రూపాయలు ఇచ్చి తూర్పాలు పట్టిస్తున్నారు. బస్తాకు రెండు కిలోలు అదనంగా కాంటా చేస్తున్నా భరిస్తున్నారు. బార్ దాన్ సంచులిచ్చినప్పటికీ సుతీల్ దారం రైతే కొనుక్కొని రావాలి. రైతు బస్తాలలో వడ్లు నింపితే హమాలికి బస్తాకు 25 రూపాయలు తీసుకుంటుండగా హమాలి నింపితే 30 తీసుకుంటున్నారు. అది పోగా తంసప్ చర్చులకు అని ఫుల్ బాటిల్ వసూలు చేస్తున్నారు. పైగా బస్తాకు రూపాయి ఇయ్యాలి అనడంతో ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఐకెపి కేంద్రంలో తనిఖీ చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

# హైస్కూల్లో విద్యార్థులతో కలిసి దాండియా ఆడుతున్న టీచర్ పాట్రిసీయా

## భళా.. దాండియా




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : రాజపేట మండల కేంద్రంలోని పీఎంశ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా పెరుమళ్ళ పాట్రిసీయా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తుంది. ఇటీవల పాఠశాలలో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో విద్యార్థులతో కలసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఇట్టి కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు పాట్రిసీయా సైతం విద్యార్థులతో కలిసి దాండియా ఆట ఆడారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చదువుతోపాటు ఆటపాటలతో చైతన్య పరుస్తూ ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ చదువు పట్ల ఆసక్తి పెంపొందిస్తుంది. విద్యార్థులతో కలిసి అద్భుతంగా దాండియా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోవడంతో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు చప్పట్లతో అభినందనలు తెలిపారు

# రోజూ నారింజ పండు తినడం వల్ల ఫ్యాటీ లివర్ తగ్గుతుందా?

ఇంటర్నెట్ డెస్క్: నారింజ పండ్లు ఆరోగ్యానికి మంచివని అందరికీ తెలిసిందే. వీటిలో విటమిన్ జ, ఫైబర్ మంచి మోతాదులో ఉంటాయి. కానీ నారింజ పండ్లు తింటే ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఇటీవల ఫ్యాటీ లివర్ సమస్య చాలా మందిలో పెరుగుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. సరైన ఆహారం తీసుకోకపోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలి లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. ఇటీవల జరిగిన ఒక పరిశోధనలో నారింజ పండ్లు తింటే ఫ్యాటీ లివర్ సమస్య తగ్గే అవకాశం ఉందని నిపుణులు గుర్తించారు. 30 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న 60 మందిపై ఈ అధ్యయనం చేశారు. వారిలో కొందరికి నాలుగు వారాల పాటు ప్రతిరోజూ సుమారు 400 గ్రాముల గింజలు లేని నారింజ పండ్లు ఇచ్చారు. ఆ తర్వాత వారి ఆరోగ్యాన్ని పరిశీలించగా, కాలేయంలో ఉన్న కొవ్వు కొంత తగ్గినట్లు, అలాగే కాలేయ ఆరోగ్య సూచికలు మెరుగుపడ్డట్లు గుర్తించారు. గింజలు లేని నారింజలను "నావెల్ ఆరెంజెస్" అంటారు. ఇవి తీపిగా ఉండి విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును తగ్గించడంలో, ముఖ్యంగా కాలేయం చుట్టూ ఉండే కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి.



**ముఖ్యమైన విషయం:**

నారింజ పండ్లు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ కేవలం నారింజలు తింటేనే ఫ్యాటీ లివర్ పూర్తిగా నయం అవుతుందని అనుకోవడం సరైంది కాదు. నారింజ పండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా తీసుకుంటే కాలేయానికి మేలు చేస్తాయి. అయితే సరైన ఆహారం, వ్యాయామం, మంచి జీవనశైలి కూడా అవసరం.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి...




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 27, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆత్మకూర్ (ఎం) గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గో ఆరాధన ఉద్యమ ప్రతినిధి నాతి బిక్షపతి గౌడ్ మరియు గో ఉద్యమ నాయకులు అన్నారు. గో ఆరాధన దినోత్సవం సందర్భంగా సోమవారం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి కి తహసీల్దార్ కార్యాలయం ద్వారా గో ప్రేమికులు వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాతి బిక్షపతి గౌడ్, కాశి నాద్, మజ్జిగ నరేష్ లు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గో సేవ కొరకు కేంద్ర చట్టం మరియు గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. గో పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాద్, బీజేపీ ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్, ఆత్మకూర్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, లోడి వెంకటేష్, మద్దెల బాలనసయ్య, బబ్బురి లింగం, బూడిద నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఎండలో బయటకు వెళ్తున్నారా? వీటిని మీ వెంట తీసుకెళ్లండి..!



రోజు రోజుకు ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోతున్నాయి. ఉదయం 9 దాటిందంటే చాలు.. భానుడు భగ్గుమంటున్నాడు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో బయటకెళితే మాడు పగిలిపోయేలా ఎండ దంచుతోంది. అందుకే.. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జనాలు జడుసుకుంటున్నారు. ఎండ కొడుతోందని అత్యవసర పనులను వదులుకోలేము కదా..? మరి ఎండ వేడిమి నుంచి ఎలా బయటపడాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..

రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పిల్లలు, వృద్ధులు ఎక్కువగా అస్వస్థతకు గురవుతున్నారు. పనిమీద బయటకు వెళ్లిన వారు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన వడదెబ్బకు గురై ఆస్పత్రులపాలవుతున్నారు. ఈ సమస్యల నుంచి బయటపడాలంటే.. వేసవి తాపాన్ని తట్టుకోవాలంటే పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లేవారు కొన్ని వస్తువులు తమ వెంట తీసుకెళ్లడం సేఫ్ అని చెబుతున్నారు.



**వాటర్ బాటిల్:** ఎండాకాలంలో ఇంటి నుంచి బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ వెంట మంచినీళ్ల బాటిల్‌ను తీసుకెళ్లాలి. ఎండ వేడిమి కారణంగా శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అందుకే.. మీ వెంట మంచి నీళ్ల బాటిల్‌ను తీసుకెళ్లాలి. తరచుగా నీరు తాగుతుండాలి. ఇలా వాటర్ తాగడం వలన శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. కొబ్బరి నీళు ల్లు, నిమ్మరసం తాగడం వలన కూడా హైడ్రేట్‌గా ఉంటారు.

**గొడుగు:** ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పనుల కోసం బయటకు వెళ్లేవారు, ఎండలో తిరిగే వారు తప్పనిసరిగా తమ వెంట గొడుగు తీసుకెళ్లాలి. గొడుగు వినియోగించడం వలన మీపై ఎండ తీవ్రత తక్కువగా ఉంటుంది. వడదెబ్బ తగలకుండా నివారించవచ్చు.

**పిల్లలకు క్యాప్:** స్కూళ్లకు వేసవి సెలవులు వచ్చేశాయి. పిల్లలు ఆటలాడుకునేందుకు బయటకు వెళ్తుంటారు. మరికొందరు పేరెంట్స్ తమ పిల్లలను స్విమ్మింగ్ క్లాసులు, ఇతర ప్రోగ్రామ్స్ కోసం కోచింగ్ సెంటర్లకు పంపిస్తుంటారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పిల్లలకు తప్పనిసరిగా క్యాప్ పెట్టి పంపించాలి. ఆటలకైనా.. కోచింగ్ సెంటర్లకైనా.. ఎండలో బయటకు వెళ్తున్నట్లయితే వారికి క్యాప్ పెట్టి పంపించండి. తద్వారా పిల్లలకు ఎండ తగలకుండా ఉంటుంది.

**సన్ గ్లాసులు:** ఎండ తీవ్ర మన కళ్లపై అధిక ప్రభావం చూపుతాయి. అందుకే.. ఎండ తీవ్రత నుంచి కళ్లను రక్షించుకునేందుకు సన్ గ్లాసులు ధరించాలి. ఈ కళ్లద్దాలు కళ్లను వేడి నుంచి రక్షిస్తాయి. ఈ గ్లాసులు మార్కెట్‌లో ఈజీగా దొరుకుతాయి.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.